విద్యతోనే సమాజంలో గుర్తింపు : జడ్పీ సీఈఓ

విద్యార్థులతో జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కొండమల్లేపల్లి, అక్టోబర్ 23 : విద్యార్థులు విద్యతోనే ఉన్నతంగా ఎదుగవచ్చని జడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్‌లోని 54 మంది విద్యార్థులకు ఎన్ఎం ఎంఎస్ కోసం మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివి, అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజరెడ్డి, ఎంఈఓ నాగేశ్వర్‌రావు, ఎన్ఎంఎంఎస్ ఇన్‌చార్జి సైదానాయక్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, సువర్ణ, జనార్దన్‌రెడ్డి, బాలజీ, నాగార్జున, సుధాకర్ పాల్గొన్నారు.

భూమి కోసం సోదరుడినే హత్య చేయించిన వ్యక్తి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, అక్టోబర్ 23: భూ వివాదం నేపథ్యంలో సొంత అన్ననే హత్య చేయించిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాకునూరి లింగయ్య, కొండయ్య, శ్రీనివాస్ అన్నదమ్ములు. వీరు 20 ఏండ్ల క్రితం గ్రామంలో ఆరు ఎకరాల భూమి కొనుగోలు చేసి, లింగయ్య పేరు మీదా పట్టా చేయించారు. ఇటీవల లింగయ్య చనిపోవడం, వారసులు ఎవరూ లేకపోవడంతో ఆయన వాటా భూమిని కూడా అన్న కొండయ్యకు తెలియకుండా తమ్ముడు శ్రీనివాస్ తన పేరా పట్టా చేయించుకున్నాడు. ఇద్దరికి దక్కాల్సిన భూమిని ఒక్కడే పట్టా చేయించుకోవడమేంటని కొండయ్య గ్రామస్థుల సమక్షంలో పంచాయితీ నిర్వహించాడు. దాంతో కొండయ్యను ఎలాగైనా చంపాలని కుట్ర పన్నిన శ్రీనివాస్ కిరాయి హంతకులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామి, చీరాల సురేశ్, జిట్టబోయిన వెంకన్నకు రూ.10 లక్షలే ఇచ్చి అన్నను హత్య చేసేలా ఒప్పందం చేసుకున్నాడు. వీరూ ఈ నెల 16న కొండయ్య ఒక్కడే ఇంట్లో ఉండగా అతడి ఇంట్లోకి వెళ్లి కత్తులతో పొడిచి, హత్య చేసి, బలవంతంగా ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్తులు వెంటపడడంతో అక్కడే వదిలి పారిపోయారు. మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ కృష్ణయ్య కేసు విచారణ చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు ప్రధాన సూత్రధారి అయిన శ్రీనివాస్‌తోపాటు మిగిలిన నలుగురు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి కత్తి, టీషర్టు, ఆటో, ఐదు సెల్‌ఫోన్లు, రూ.15 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రకటన

నా క్లుంటు అయిన కరీమా బేగం, భర్త షేక్ అబ్దుల్ షుకూర్, నివాసం ఇస్లామపురా, దేవరకొండ పట్టణం & మండలం, నల్గొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఇంటి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 25233/2021, దాని యొక్క లింకు దస్తావేజు నెం. 2237/1979, Dt: 07-12-1979, SRO-Nalgonda ద్వారా సంక్రమించినది. ఇట్టి లింకు దస్తావేజు ఇల్లు మారుతున్నపుడు పోయినది. ఇట్టి విషయమై నల్గొండ 1-పట్టణ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఇంటి నం. 3-3-84 New & (Old No.3-3-67), విస్తీర్ణం: 237.67 చ.గ.లు = 198.66 చదరపు మీటర్లు ఖాజబోలి, నల్గొండ పట్టణం & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ఇతరుల ఇల్లు, దక్షిణం: 10.00 వైడ్ రోడ్డు, తూర్పు: 15.00 వైడ్ రోడ్డు, పడమర: 5.00 వైడ్ Lane, ఎవ్వరికైనను పై దస్తావేజులు ఎవ్వరికయినా దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

నల్గొండ, తేది: 22-10-2024

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ,
ఇ.నం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ- 508001. తెలంగాణ సెల్: 9440422393

M.J.R COLLEGE OF EDUCATION
VILL&MANDAL MARRIGUDA NALGONDA DIST 508245. CELL: 9440929903.
SPOT ADMISSIONS FOR B.ED.(2024-25).

The following candidates are not reported till today 17-10-2024.If they are not reported on or before 29.10.2024 their admissions will be treated as cancelled and allotted to spot admissions on 30-10-2024.

S.No	RANK	H.T.No	Category	Name	Details of Allotment	Methodology
1	13436	2415704030	BC-B	BAIROJU NEHA	REG_OPEN_OU_GEN	BIO SCIENCE
2	17424	2425301161	SC	PERLA MANISHA	REG_OPEN_OU_GEN	BIO SCIENCE
3	17647	2425902113	ST	NUPA VISHNU MEGHA VARDHAN	REG_BCE_OU_GEN	BIO SCIENCE
4	18557	2425707083	SC	KOTHAPALLY BHAGYALAXMI	REG_SC_OU_FEM	BIO SCIENCE
5	18994	2416008012	SC	JUNUGUERU SONIYA	REG_SC_OU_FEM	BIO SCIENCE
6	21708	2425601115	BC-D	PILLI LALITHA	REG_BCB_UNR_FEM	BIO SCIENCE
7	22137	2415601166	BC-B	PATHULOTHU MAMATHA	REG_ST_OU_FEMALE	BIO SCIENCE
8	22980	2415501120	BC A	REDDYPALLI JYOTHI	REG_BC A_OUGEN	BIO SCIENCE
9	27100	2415701265	ST	PUNEM PAVAN	REG_ST_OU_GEN	SOCIAL STUDIES

Interested candidates who are eligibility in Ed.CET -2024 may attend SPOT ADMISSIONS on 30-10-2024 with original certificates in the college Office along with Prescribed fee of the Government of Telangana.

Sd/- **Correspondent**

Note: few Management Seats are available .Interested candidates may also contact on Office working hours with or without Ed.CET

CHINMAY CHANDRAMATHI COLLEGE OF EDUCATION
(Recognised by NCTE, Affiliated to Mahathma Gandhi University)
DEVARAKONDA VILLAGE & MANDAL, NALGONDA DIST. TELANGANA
Contact Number: 9703685303, 9177213746

B.Ed. SPOT ADMISSIONS 2024-2025

The following candidates who took admission in our College through TS Edcet-2024 Counseling. Have not yet reported for admission, they are required to report on or before 28-10-2024 by 4:00 PM otherwise their seats will be treated as cancelled.
Note: Spot Admissions will be conducted on 29-10-2024 by 10:00 AM.

S.No.	RANK	H.T.No.	NAME OF THE STUDENT	DETAILES OF VACANCY
1	17633	2425601127	CHINTHA MANEESHA	CCCD-BIO-SCI-OU-SC-Female
2	23351	2425108092	MADEM ANUSHA	CCCD-BIO-SCI-OU-BC.D-Female
3	28393	2416601084	PUNEM GAYATHRI	CCCD-PHY-SCI-OU-ST-Female
4	23748	2426202079	MATTA NAVANEETHA	CCCD-SOC-OU-BC.B-Female
5	26624	2425302299	KADARI SHIRISHA	CCCD-SOC-OU-BC.D-Female
6	28320	2415301146	DHANAVATH MANJULA	CCCD-SOC-OU-ST-Female

Note: All vacancies will be filled (not filled in counseling seats also) through spot admission as per the guideline issued by the CONVENOR Edcet-2024 spot admission at the college premises on 29-10-2024 between 10.00 AM to 5 P.M candidates who are qualified in TS-Edcet 2024 to attend the Spot admission along with all original certificates prescribed Fee.

Sd/- PRINCIPAL

SRI AUROBINDO COLLEGE OF EDUCATION [B.Ed]
Postal address:Cheruvugattu,yellareddygudem(p) Narketpally, Nalgonda Phone No:9948419971
B.ED SPOT ADMISSION-2024-2025

The below following candidates who alloted in our college through TS Edcet-2024 counseling they are not reported till today.they are instructed to report at the college on or before 29-10-2024 by 4.00 pm otherwise the seats are treated as cancelled and filled those admissions in spot as per TS Edcet admission Guidelines -2024

S.No	Rank	H.T.No.	Name	CASTE	Detaills of Vecancy
D1	18200	2415307124	KOMMANABOINA SWATHI	BC-D	REG_BIOSC_BCD-_OU_GEN
D2	15638	2425109097	G SHIRISHA	BC-D	REG-MAT-BCE-OU-GEN
D3	17847	2415113270	VALLURI POOJA	BC-B	REG_MAT-BCB_OU_FEMALE
D4	18369	2415107097	MADAVI TARUN	ST	REG_PHY_BCD-OU_GEN
D5	23094	2415501117	BIKSHALA NAVYA	BC-B	REG_PHY-OPEN-OU_FEMALE
D6	22506	2426603015	EEKA CHANDANA	ST	REG-SOC_ST_OU_GEN
D7	23113	2425101358	THANDRALA SWAPNA	BC-A	REG_SOC_BCA_OU_FEMALE
D8	25420	2415501116	RAMARAO MADUGULA	SC	REG_SOC-BCC_UNR_GEN
	Total No. Vacancies (Methodology wise)				
	1. MATHEMATICS : 02	2. PHYSICAL SCIENCE : 02		3. BIOLOGICAL SCIENCE : 01	
	4. SOCIAL STUDIES :03	5. UNFILED : 18		TOTAL-26	

The Candidates who need admission in to B.Ed , can attend the spot admission at the college on 1.11.2024 at 10.00 am with all Original certificates and tution fee prisribed by Government of Telangana.

sd/- Principal

SOGHRA COLLEGE OF TEACHER EDUCATION
Recognized by NCTE, New Delhi & Affiliated to MG University, Nalgonda
Konda Bheemanapally(V), Devarakonda(M), Nalgonda Dist – 508248

SPOT ADMISSIONS – 2024 (B.Ed)

The following candidates have been allotted by the Convener but they did not take admission in to the college. They should take admission in the college on or before **29.10.2024** before 4:00 PM failing which their allotment will be treated as cancelled and seats will be filled in the Spot Admission by the qualified candidates by **30.10.2024.**

S.No	Rank	Hall Ticket Number	Name	Methodology	Caste	Allotted Category
1	3370	2415309046	BARIGELA VINAY	Biological Science	SC	REG_SC_OU_GEN
2	18178	2425103105	AKAND HARICHARANRAJ	Biological Science	BC-D	REG_BCD_OU_GEN
3	18418	2425111343	ARENDULA PRANEETHA	Biological Science	SC	REG_SC_OU_FEMALE
4	18458	2425111552	GADDAM SRAVANTHI	Biological Science	SC	REG_SC_OU_GEN
5	26636	2416007107	GAJARLA SWAPNA	Biological Science	BC-B	REG_BCB_OU_GEN
6	27033	2425108021	LINGALA REVATHI	Biological Science	BC-B	REG_BCA_OU_GEN
7	17241	2415302188	JULPHIN ALIA	Mathematics	BC-E	REG_OPEN_OU_GEN
8	27866	2415204470	VARKALA JYOTHI	Social Studies	SC	REG_BCA_OU_GEN
9	28307	2415702041	NUNAVATH VIJAYA LAXMI	Social Studies	ST	REG_BCD_OU_GEN

Eligibility: Pass in Degree and qualified in TS-EdCET-2024 Examination and not taken admission anywhere so far. All original certificates and TC should be handed over at the time of Spot Admission If admission is granted. Processing fee and Tuition fee etc. for 1st year as fixed should be paid on that day only. Otherwise admission will be granted to the next available merit candidate. Interested candidates may attend for **Spot Admission on 30.10.2024 at 10:30 AM in the college**. Not eligible for scholarship. For further details if any:

MA KHALEEL, Secretary & Correspondent
Contact: 9440722535, 9491556102 & 9704051272

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | ఉమ్మడిగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | చింతపల్లి : 9182777630 | దామరచర్ల : 9182777630

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 23 : పత్తి రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7,521 పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చౌడంపల్లిలోని వరలక్ష్మి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు. ఇప్పటి వరకు కాటన్ మిల్లుకు వచ్చిన పత్తి ప్రస్తుతం మిల్లులో ఉన్న పత్తి తేమ శాతం తనిఖీ చేశారు. మిల్లుకు పత్తి తెచ్చిన రైతులతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పత్తిలో తేమశాతం 12కు మించకుండా ఆరబెట్టి తీసుకెళ్లాలన్నారు. అయితే ప్రతిరోజూ వర్షం కురుస్తున్నదని, దాంతో పత్తిని ఎండబెట్టలేక పోతున్నామని రైతులు కలెక్టర్‌కు చెప్పగా ఆయన స్పందించి.. ఈ నెల 26 వరకే వర్షాలు ఉన్నాయని, ఆ తర్వాత లేవని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ చౌడంపల్లి, నార్కట్‌పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆయన వెంట సీసీఐ సీనియర్ సీపీఓ కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ హరీశ్, మార్కెటింగ్ అధికారి చాయాదేవి, వరలక్ష్మి కాటన్ మిల్లు యజమానులు శ్రీధర్‌రెడ్డి, కల్పన, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అంకిత భావంతో రాణించవచ్చు

నల్లగొండ :అంకిత భావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలో నైనా రాణించవచ్చని కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ ఆర్సెటీలో టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందిన వారికి బుధవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఆర్సెటీ డైరెక్టర్ రఘుపతి పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీ కబడ్డీ జట్టు ఎంపిక

రామగిరి, అక్టోబర్23: మహాత్మాగాంధీ యూనివర్సిటీ కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు బుధవారం యూనివర్సిటీలో నిర్వహించారు. వర్సిటీ అనుబంధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 డీగ్రీ, పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల నుంచి55 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి హరీశ్‌కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ టీం విద్యార్థులు ఈ నెల 30 నుంచి నవంబర్ 3 వరకు చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఆర్.మురళి, వై.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

వర్షానికి తడిసిన ధాన్యం

శాలిగౌరారం, అక్టోబర్ 23 : మండలం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి పోశారు. ప్రస్తుతం మార్కెట్‌లో 30వేల బస్తాల ధాన్యం ఉన్నది. కానీ నిర్వాహకులు కాంటాలు ఆలస్యం చేస్తుండడంతో వర్షానికి ధాన్యం తడుస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోగా సాయంత్రం వాటిని కొనుగోలు చేయక పోవడంతో కేంద్రంలోనే కుప్పగా పోశారు. మంగళవారం రాత్రి భారీ వర్షం కురియడంతో ధాన్యం పూర్తిగా తడిసింది.

నెల్లికల్ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలి :సబ్ కలెక్టర్

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నారాయణ్

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నెల్లికల్ లిఫ్టు పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్ కోరారు. మండలంలోని నెల్లికల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్టు ప్రాజెక్టులో భాగంగా రైతుల పొల్లాల్లోంచి పైపులైన్లు వేస్తారని, సదరు భూమికి ప్రభుత్వం రైతులకు పరిహారం అందిస్తుందని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించి ఎర్రచెరువుతండా, నెల్లికల్, పిల్లిగుండ్లతండా, జాల్‌తండా గ్రామాల రైతుల భూముల్లోంచి పైప్‌లైన్ వేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తాసీల్దార్ అనిల్, ఆర్ఐ లక్ష్మీకాంత్, నెల్లికల్ ప్రాజెక్టు ఇంజినీర్లు, సర్వేయర్లు, పాల్గొన్నారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్‌హౌస్

ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నల్లగొండ సిటీ, అక్టోబర్ 23 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లాకేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ రాములునాయక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోలీసుల విధులు, ఆయుధాలపై అవగాహన కల్పించారు. బాంబ్ డిటెక్టర్, పోలీస్ డాగ్స్, ఫింగర్ ప్రింట్, క్లూస్‌టీం, షీటీమ్ భరోసా, కంమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు వంటి వాటిపై పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాములునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ రమేశ్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ ఐలు సంతోశ్, శ్రీను, ఆర్ఎస్ఐలు కళ్యాణ్, రాజీవ్, సాయిరాం, నాగరాజు పాల్గొన్నారు.

వివిధ పోలీస్ స్టేషన్లలో..

తిప్పర్తి ఎస్ఐ సాయిప్రశాంత్, నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్, నిడమనూరు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది, త్రిపురారంలో హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐ వై.ప్రసాద్,మాడ్గులపల్లిలో ఎస్ఐ ఎస్.కృష్ణయ్య, చండూరులో సీఐ వెంకటయ్య, ఎస్ఐ వెంకన్న, ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. విద్యార్థులకు పోలీసుల విధులు, పోలీస్ స్టేషన్ వ్యవస్థ, రికార్డులు, ఆయుధాలపై అవగాహన కల్పించారు.

'అవి పట్టా భూములే'

మిర్యాలగూడ, అక్టోబర్23 : దామరచర్ల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో రైతుల నుంచి తాము పట్టా భూములనే కొనుగోలు చేశామని, అవి సీలింగ్ భూములు కావని మిర్యాలగూడ పట్టణానికి చెందిన రైతులు ఆమటి రామాంజనేయులు, వింజం ముసలయ్య, సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు. పట్టెపు పద్మ, జూబిశెట్టి శ్రీనివాసరావుల నుంచి 6.14 ఎకరాల భూమిని రామాంజనేయులు, బలుగురి ఏసమ్మ, రాయికింది చిన్న కోటయ్యల నుంచి 5.29 ఎకరాలు భూమిని, వింజం ముసలయ్య, జమ్మికుంట సైదమ్మ నుంచి 2.25 ఎకరాల భూమిని సాధినేని శ్రీనివాసరావు కొనుగోలు చేశారని వివరించారు. కొనుగోలు చేసిన భూములు 1990- 1991 నుంచి పట్టా భూములుగా ఉన్నాయని, 30 ఏండ్లుగా పట్టా భూములుగానే రికార్డుల్లో ఉన్నాయన్నారు. 15 రోజుల క్రితం వరకు కూడా ధరణిలో పట్టా భూమిగానే ఉన్నదని, పదిరోజుల క్రితం సీలింగ్ భూమిగా నమోదు చేశారని ఆరోపించారు. భూముల కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, రెవెన్యూ అధికారులు తమకు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా ఏకపక్షంగా పట్టాలు రద్దు చేయటం సరికాదన్నారు. తాము తప్పుడు పట్టాలు చేయించుకున్నట్లు కొంతమంది దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. భూవివాదంపై తాము న్యాయస్థానాలను ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

ప్రజాభిప్రాయ సేకరణ అంటూ.. గొంతునొక్కే యత్నం

రామన్నపేటకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అరెస్ట్

నాంపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

చిట్యాల, అక్టోబర్ 23 : రామన్నపేట మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు వల్ల కలిగే నష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి నిర్బంధించారు. పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లే ప్రజలను అడ్డుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను వట్టిమర్తి శివారులోని ఓ హోటల్ వద్ద పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి మునుగోడు, చండూరు మీదుగా నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తాను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తన అభిప్రాయం చెప్పడానికి వెళ్తున్నానని ఎంత చెప్పినా పోలీసులు వినిపించుకోలేదు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి వెళ్లే నాయకులను, ప్రజలను అరెస్టు చేసి అభిప్రాయాలు ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామానికి వ్యతిరేకమన్నారు. ప్రజా పోరాట సమితి అధ్యక్షుడు నూనె వెంకటస్వామిని అరెస్టు చేసి కట్టంగూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

తరలిన పెద్దకాపర్తి నాయకులు

ప్రజాభిప్రాయ సేకరణకు మండలంలోని పెద్దకాపర్తికి చెందిన అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేయవద్దంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుతూ తరలివెళ్లారు.

నాంపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

నాంపల్లి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నాంపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో పాటు నాంపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేకర్, నాయకులు బెల్లి సత్తయ్య, బుషిపాక నగేశ్, కర్నె యాదయ్య, బైరపాక ఎల్లయ్య, బుషిపాక ఏడుకొండల్, గంజీ సంజీవ, గౌరు కిరణ్, జనార్దన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేలు హౌస్ అరెస్ట్

నల్లగొండ : రామన్నపేటలో అంబుజా సిమెంట్ కోసం నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరు కాకుండా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవింద్ర కుమార్‌తో పాటు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని బుధవారం కంచర్ల నివాసంలో పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. అదే సమయంలో వచ్చిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని సైతం అరెస్ట్ చేశారు.

మాజీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

దేవరకొండ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బాలూనాయక్

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 23 : దేవరకొండ పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ముత్యాలమ్మ కాలనీ నుంచి పర్వతాల చెరువు వరకు రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణాభివృద్ధికి అధిక నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన వసతులు, తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్లలో ఎస్సెల్బీసీని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్